సింపుల్ రెమెడీస్ తో

# వృషభ లగ్నం

ఇందు డిగ్రీలలో; ద్వాదశ భావ ఫలితాలు

విద్య, వృత్తి,ఉద్యోగ,వ్యాపార ,వివాహ, సంతాన,
రాజయోగములతోబాటు అనేక అంశాలు ఇవ్వబడ్డాయి



TAURUS



వృషభరాశి లక్షణాలు,
అనేక నూతన విశేషాంశములతో..



స్త్రీలకు
ప్రత్యేక ఫలితాలు

- శ్రీ పుచ్ఛా శ్రీనివాసరావు



# వృషభం

సౌరచాంద్రమాన పద్ధతులలో వృషభరాశివారు,
పాశ్చాత్య పద్ధతిలో వృషభరాశివారు &
వృషభలగ్నంవారికి చెందిన ఫలితాలు
పూర్తి వివరణలతో


శ్రీపుచ్ఛా శ్రీనివాసరావు
విజయవాడ





ప్రకాశకులు: ఫోన్ : 0883-2462565

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హెూటల్ ఎదురుగా, కోటగుమ్మం,
రాజమండ్రి - 1.

Like us to Follow: **Face Book** / Mohan Publications
Find us on: **Google Play Android App..** Mohan Publications

2015

# వృషభం

**సౌరచాంద్రమాన పద్ధతులలో వృషభరాశివారు,
పాశ్చాత్య పద్ధతిలో వృషభరాశివారు &
వృషభలగ్నంవారికి చెందిన ఫలితాలు
పూర్తి వివరణలతో**

రచన
శ్రీపుచ్చా శ్రీనివాసరావు
విజయవాడ
89777 65444
putchasr@yahoo.com

© మోహన్ పబ్లికేషన్స్‌వారివి

కాపీలకు

మోహన్ పబ్లికేషన్స్,
అజంతా హొటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమండ్రి. 1
WWW.MOHANPUBLICATIONS.COM

# Putcha Srinivasa Rao

*Astrologer & Writer*

23-4-20, Kakara parthi St, Satyanarayanapuram, Vijayawada. 11,
cell: 89777 65444 putchasr@yahoo.com


## నామాట

ద్వాదశ రాశులను గురించి లేదా ద్వాదశ లగ్నాల గురించి భారతీయ భావనలు ఎలా ఉన్నాయి. పాశ్చాత్యుల ఉద్దేశాలు ఎలా ఉన్నాయో తెలియచేసే రచనలు తెలుగులో లేవనే చెప్పవచ్చును. రాశీ ఫలితాలు, పరిహారాలను గురించి తెలియచేసే పుస్తకాలున్నా ఖగోళం ఆ రాశీ స్వరూపం ఏమిటి, పాశ్చాత్యులు భావనలు ఎలా ఉన్నాయి వారు ఈ లక్షణాలను ఎలా విశ్లేషించారు అనే విషయాలు మనకు పెద్దగా తెలియవనే చెప్పాలి. దీనిని దృష్టిలో పెట్టుకుని అందరికి ఉపయోగపడేలా అంటే ఆయా లగ్నాలవారికి, ఆయారాశులు చంద్రరాశులవారికి, సౌరమానం ప్రకారం ఫలితాలు సరిపోయేలా ఈ రచనను ప్రణాలిక చేయబడి ఈ నాటికి మీ చేతులలోకి వచ్చింది.

ఇందులోని మొదటి భాగంలో రాశీ కారకత్వాలు, ఖగోళస్వరూపం, ప్రేమ, వివాహం, ఆరోగ్యం వంటి విషయాలను తెలియచేయడం జరిగింది. రెండవభాగంలో లగ్న ప్రధానంగా సంపూర్ణగా వివరాలను రాజయోగాలను ఇవ్వడం జరిగింది. మూడవ భాగంలో ఆయా రాశీనాధుడు గురించి లక్షణాలు, నివారణాచర్యలు, ఇవ్వడం జరిగింది. ఇది సామాన్యులనుండి విద్యార్థులు, పండితుల ఆదరణ పొందుతుందని ఆశిస్తున్నాను. ఈ సమయంలో మా గురువుగారు మహామహోపాధ్యాయ, వాచస్పతి జ్యోతిష విజ్ఞాన భాస్కర బ్రహ్మశ్రీ మథుర కృష్ణమూర్తిశాస్త్రిగారి ఆశీస్సులు లేకుండా ఇటువంటి రచనలు సాగించడం కష్టం. వారి పాదపద్మములకు నా శిరస్సు తాకించి వందనాలు చేస్తున్నాను. ఈ రచనల విషయంలో సంపూర్ణ స్వాతంత్రాన్ని ఇచ్చి ప్రోత్స హించినవారు మోహన్ పబ్లికేషన్ అధినేత శ్రీ ఆకుల రామచంద్రరావుగారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను.

మన్మథ వైశాఖ పౌర్ణమి

పుచ్చాశ్రీనివాసరావు

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | 3 |
| | విషయసూచిక | 4 |
| 1. | వృషభరాశి కారకత్వములు | 7 |
| 2. | ఖగోళంలో వృషభరాశి | 10 |
| 3. | జ్యోతిషంలో వృషభం | 13 |
| 4. | వృషభరాశివారి లక్షణాలు | 15 |
| 5. | స్నేహం, ప్రేమ, పెళ్ళి,సుఖం | 21 |
| 6. | వృత్తి, ఉద్యోగములు | 27 |
| 7. | ఆరోగ్యము | 28 |
| 8. | లగ్నం ప్రాముఖ్యత | 32 |
| 9. | వృషభ లగ్న పరిచయం | 38 |
| 10. | వృషభ లగ్న విశేషాలు | 39 |
| 11. | వృషభ లగ్నం-రాశ్యాయు ఫలితాలు | 42 |
| 12. | వృషభ లగ్నం-డిగ్రీ, ద్రేక్కాణ,నవాంశఫలితాలు | 43 |
| 13. | వృషభ లగ్నం-ఆయుర్దాయం | 49 |
| 14. | వృషభ లగ్నం- ధనయోగాలు | 51 |
| 15. | వృషభ లగ్నం- వివాహయోగాలు | 54 |
| 16. | వృషభ లగ్నం- సంతానయోగాలు | 56 |
| 17. | వృషభ లగ్నం- రాజయోగాలు | 58 |
| 18. | వృషభ లగ్నం- స్త్రీ జాతకం | 61 |
| 19. | వృషభ లగ్నం- రత్నధారణ | 64 |
| 20. | వృషభ లగ్నం- మహాదశలు | 66 |
| 21. | వృషభ లగ్నం- కుజదోషం | 69 |
| 22. | వృషభ లగ్నం- 12భావాలలో రవి | 72 |

| | | |
|---|---|---|
| 23. | వృషభ లగ్నం- 12భావాలలో చంద్రుడు | 80 |
| 24. | వృషభ లగ్నం- 12భావాలలో కుజుడు | 89 |
| 25. | వృషభ లగ్నం- 12భావాలలో బుధుడు | 98 |
| 26. | వృషభ లగ్నం- 12భావాలలో గురుడు | 107 |
| 27. | వృషభ లగ్నం- 12భావాలలో శుక్రుడు | 116 |
| 28. | వృషభ లగ్నం- 12భావాలలో శని | 125 |
| 29. | వృషభ లగ్నం- 12భావాలలో రాహువు | 134 |
| 30. | వృషభ లగ్నం- 12భావాలలో కేతువు | 142 |
| 31. | శుక్రుడు -ముఖ్యమైన కారకత్వములు | 152 |
| 32. | వేదాలలో శుక్రుడు | 153 |
| 33. | శుక్రుడు విశేషాలు | 155 |
| 34. | శుక్రదోషములు-వివిధ నివారణోపాయములు | 158 |
| 35. | శుక్రుడు ధ్యాన శ్లోకములు, | 161 |


వృషభరాశి వృక్షం, వృషభరాశి జంతువు, వృషభరాశి పక్షి, వృషభరాశి అల్పమూల్యధారణ, చేయవలసిన దానములు, దర్శించవలసిన దేవాలయములు, గ్రహదోషాలకు చేయవలసిన స్నానములు, పాశ్చాత్య కారకత్వాము, అర్ధములు మొదలైన పట్టికలతో అనేక నూతన విషయాలతో....

♉

# వృషభ రాశి

## కారకత్వములు

| | | |
|---|---|---|
| 1. | యూనికోడ్ గుర్తు | ♉ |
| 2. | Latin Name | Tauras(Tauri) |
| 3. | English Name | The Bull |
| 4. | ఇతర పేర్లు | **వృషభ, తాబురి, గౌ, వృష, ఉక్షా అనడ్వాన్, సౌరభేయ, దూరక్షోభీ(8పేర్లు)** |
| 5. | ఆకారం | **వృషభం(పాశ్చాత్య, భారతీయ)** |
| 6. | అధిపతి | **శుక్ర** |
| 7. | లింగం | **స్త్రీ** |
| 8. | తత్త్వం | **భూమి** |
| 9. | స్థితి | **స్థిర** |
| 10. | దిక్కు | **దక్షిణ** |
| 11. | మాసం | **వైఖాఖ** |
| 12. | సాయనమాసం | **ఏప్రియల్ 21 – మే 21** |
| 13. | సౌరమాసం | **మే 14– జూన్ 14** |
| 14. | నప్పేవారం | **శుక్రవారం(అనుకూలం),బుధ,శని** |
| 15. | నప్పనివారం | **మంగళ,ఆది,గురు** |
| 16. | సంఖ్య | **6** |
| 17. | ఉచ్చాది | **చంద్ర $3^0$** |
| 18. | నీచాది | **–** |
| 19. | మూలత్రికోణ | **శుక్ర 15–30** |
| 20. | శుభులు | **బుధ,శని** |

| | | |
|---|---|---|
| 21. | సములు | **కుజ** |
| 22. | పాపులు | **గురు,కుజ,చంద్రులు** |
| 23. | యోగకారకులు | **శని** |
| 24. | మారకులు | **గురు,కుజ** |
| 25. | జాతి | **వైశ్య** |
| 26. | సత్వాదిగుణం | **రజస్సు** |
| 27. | దిన/రాత్రి బలం | **రాత్రి** |
| 28. | దినస్వామి | **శుక్ర (ప్రశ్నలో)** |
| 29. | రాత్రిస్వామి | **చంద్ర (ప్రశ్నలో)** |
| 30. | ఉదయం | **పృష్ఠదయం** |
| 31. | అంధాది సంజ్ఞ | **బధిర** |
| 32. | సంతానసంజ్ఞ | **సమ** |
| 33. | ఉష్ణాదిసంజ్ఞ | **సమ** |
| 34. | స్వభావం | **సౌమ్య** |
| 35. | శబ్దం | **అధిక శబ్దం** |
| 36. | జలం | **సజల** |
| 37. | పాదం | **చతుష్పద** |
| 38. | గృహద్వారం | **పశ్చిమ** |
| 39. | హ్రస్వ/దీర్ఘ | **హ్రస్వ(పొట్టిది)** |
| 40. | నివాసం | **గ్రామం** |
| 41. | బాధకస్థానం | **వృశ్చికం** |
| 42. | నప్పే రంగులు | **నీలం,గులాబి, ఆకుపచ్చ(ఆక్వా)** |
| 43. | నప్పని రంగులు | **ఎరుపు, పసుపు** |
| 44. | ధాతుమూలాది | **మూలం** |
| 45. | నక్షత్రాలు | **కృత్తిక2,3,4, రోహిణి, మృగశిర2** |
| 46. | ఖగోళవైశాల్యం | **441 చదరపు డిగ్రీలు** |
| 47. | రత్నం | **పచ్చ(పాశ్చాత్యపద్ధతి), వజ్రం** |

| | | |
|---|---|---|
| 48. | లోహం | **కాపర్,** |
| 49. | ద్వాదశలవణాలు | **(సోడియం సల్ఫేట్** |
| 50. | జంతువు | **ఎద్దు** |
| 51. | వృక్షం | **సప్తపర్ణి(ఏడాకుల పొన్నచెట్టు)** |
| 52. | పక్షి | **ఫీజెంట్** |
| 53. | పువ్వులు | **పెద్దగులాబీలు, నీలంరంగు పువ్వులు** |
| 54. | కాలపురుషాంగ | **ముఖం** |
| 55. | శరీరతత్వం | **వాత** |
| 56. | ఆహారం | **తినదగినవి(క్రాన్‌బెర్రీస్,బీట్‌రూట్,కాలీఫ్లవర్,దోస కాయలు, బచ్చలికూర,ఉల్లిపాయలు, బెండకాయ గుమ్మిడికాయ, బీన్స్, హార్స్‌రాడిష్, గింజలు** |
| 57. | ఆహారం | **తినకూడనివి(ఐస్‌క్రీమ్‌లు,బరువైన ఆహారపదార్థాలు కార్బోహైడ్రేట్(పిండిపదార్ధములు) ఎక్కువున్నవి** |
| 58. | దేశములు(లియో) | **అజర్‌పైజాన్,ఆసియామైనర్,కాక్సస్, సైప్రస్, జార్జియా,హాలెండ్, ఐర్లాండ్, మెడియా,పర్షియా, పోలాండ్, ఉత్తర రష్యా** |
| 59. | దేశములు(సౌర) | **ఆస్ట్రియా(మే15),ఈక్వెడార్(మే13),ఇజ్రాయేల్( మే 14, జపాన్(ఏప్రిల్28),పరాగ్వే(మే14),సియారా లియోన్(ఏప్రియల్27),టాంజానియా(ఏప్రియల్ 26),టోగో(ఏప్రియల్ 27)** |
| 60. | ఇష్టదేవతలు | **సుబ్రహ్మణ్య,సూర్యనారయణ** |
| **61.** | సంగీతస్వరం | **పాశ్చత్య పద్ధతి 'C#' హిందూ-కైకశి నిషాదం** |



# ఖగోళంలో వృషభం




ఉత్తరార్ధగోళంలో మేష మిధునరాశుల మధ్యన వృషభరాశి 797చదరపు డిగ్రీల వైశాల్యం కలిగి అరిగా, మేషం, పెర్సస్, సీటస్, ఎరిడానిస్, ఓరియన్, మిథునం హద్దులుగా ఉన్న రాశి. ఇందులో ఉన్న మొత్తం నక్షత్రాలు 19. వాటిలో అత్యంత ప్రకాశవంతమైనవి 4.

క్రీ.పూ. 4200–2050సంవత్సరాల మధ్య వసంత విషువత్తువు వృషభరాశిలో ఉండేది. ఈజిప్షియన్లు, సుమేరియన్లు క్రీ.పూ. 3000కాలంలో వసంత కాలంలో వ్యవసాయపనులు ప్రారంభించేవారు. ఆ సమయంలో వ్యవసాయం ప్రధాన వృత్తి కావడం, వ్యవసాయానికి ఆకాశంలోని ఎద్దుకు ప్రోద్బలమైంది. ఇదే సమయంలో రాగి, కంచుయుగాలు ప్రారంభం కావడంతో వృషభరాశికి మూలకంగా రాగిని చెపుతారు. భారతీయ జ్యోతిషంలోని మూడవరాశైన మిథునమునకు అంటే ఆదిదంపతులైన శివపార్వతులకు ధ్వజము, వాహనము ఈ వృషభమే, అంటే నందీశ్వరుడు.

రాశీచక్రములోని ఈ వృషభానికి 4కొమ్ములు, 3కాళ్ళు, 2శిరస్సులతో ఎవరిపైనో తల విసురుతున్నట్లు కనిపిస్తుంది. ఋగ్వేదములో చెప్పబడిన వృషభం ఇలాగే ఉంటుంది. "చత్వారి శృంగా త్రయో అస్యపాదా ద్వేశీర్షే...వృషభోరోర వీతి".. వేదోక్తములైన సమస్త శుభాశుభ శ్రౌతస్మార్త కర్మలలో ప్రారంభంలో అగ్నిని ఆవాహన చేసేప్పుడు ఈ మంత్రాన్ని చదువుతారు. కృత్తికాది దేవతలు కృత్తిక రూపుడైన అగ్నిదేవుడు వృషభరాశిలోనివారు. కృత్తికలో 1పాదం మినహా యిస్తే మిగిలిన

3పాదాలు వృషభంలోనే ఉండడం గమనించవచ్చును. కాబట్టి అగ్ని వృషభస్థితుడు. ఇలా వృషభరాశిని గురించి ఋగ్వేదములో మరికొన్ని చోట్ల వర్ణించబడింది.

కృత్తికా నక్షత్రం మంగలికత్తి ఆకారంలో ఉంటుంది. ALCYONE (Eta Tau), Celaeno (16 Tau), Electra (17 Tau),Taygeta (19 Tau), Maia (20 Tau),Asterope (21 Tau) Sterope II (22 Tau), Merope (23 Tau), Atlas (27 Tau) Pleione (28 Tau).




ఒకప్పుడు అగ్ని సప్తర్షుల భార్యలను మోహించి విరహవేదన పడుతుంటే అగ్నిదేవుని భార్యయైన స్వాహాదేవి తన భర్తకోరికను తీర్చదలిచి ఒకొక్కరాత్రి ఒకొక్క ఋషిపత్ని వేషం వేసుకుని స్వాహాదేవి తన భర్తతో క్రీడించింది. వశిష్ఠుని భార్య అరుంధతి రూపాన్ని మాత్రం స్వాహాదేవి అనుకరించలేకపోయింది. ఈ సంగతి తెలిసిన ఋషులు తమ భార్యలతోనే రమించాడని భావించి. తమ తమ భార్యలను విడిచిపెట్టారు. తాము ఎటు వంటి అకృత్యం చేయలేదని, తమ వేషాలను స్వాహాదేవి అనుకరించిందని వేడుకున్నారు.

అరుంధతి రూపాన్ని ధరించలేకపోయిన స్వాహాదేవి మగిలిన 6మునిపత్నులను అనుకరించగలిగిందంటే వీరిలో లోపం ఉందని భావించి విడిచిపెట్టడంతో వారు ఆకాశంలో తారకలుగా మారిపోయారు.

పాఠాంతరంలో ఈ విధంగా విడిచిపెట్టబడిన ఋషిపత్నులు కుమార స్వామివద్దకు పోయి, పుత్రభావదృష్టితో పుణ్యస్థానంలో నిలుప వలసిందింగా కోరగా ఇంద్రుని సలహాతో వారిని అగ్నిదైవత్వం చేసి ఆకాశంలో నిలిపాడు.

శివరేతస్సు గంగానదిలో పడి, అక్కడ స్నానం చేస్తున్న కృత్తికలు అనే 6 అక్కచెలెళ్ళలో ప్రవేశించి, ఈ ఆరుగురికి కలిపి ఆరుతలలు, ఒకే మొండెం కలిగిన ఒకే కొడుకుగా పుట్టేడు. కృత్తికలకు పుట్టిన ఈయన కార్తికేయుడు.

సప్తమాతృకలు– కుమారస్వామి తన ఇంద్రపదవికి ఎసరు పెడతాడని భావించిన ఇంద్రుడు కుమారుని చంపమని సప్తమాతృకలను పంపుతాడు. వారు కుమారుని తపో విశేషానికి భయపడి అతనినే శరణుకోరగా, వారిని మాతృభావంతో విడిచిపెట్టాడు. కనుకనే కుమారస్వామికి సప్తమాతరనామం వచ్చింది. కృత్తికలు ఒకప్పుడు ఏడు అనదానికి ఈ కథ తోడ్పడుతుంది.(స్కాంద) ఇలాగే బ్రహ్మాండపురాణంలోను కుమారస్వామి జననం సందర్భంలోను ఈ కృత్తికల ప్రస్తావన కనిపిస్తుంది.

ఈ రాశిలోని ప్రధానమైన నక్షత్రం రోహిణి. ఆకాశంలో అత్యంత ప్రకాశ వంతంగా కనిపించే తారలలో 14వది రోహిణి. దీనికే ఆల్ఫాతౌరి, ఆల్డె బెరాన్ అనేపేర్లు చెప్పబడ్డాయి. ఇది భూమికి 65కాంతి సం.రాల దూరంలో మన సూర్యునికంటే 65రెట్లు పెద్ద నక్షత్రం. 153 రెట్లు ప్రకాశమవంతమైనది. దీనిని మన సూర్యుని స్థానంలో కూర్చోపెడితే బుధగ్రహం వరకు ఆక్రమిస్తుంది. ఎర్రనిరంగులో కెంపులాగ వెలుగుతూ ఉంటుంది. దీనికి ఎద్దుకన్ను అంటారు. చీకట్లో ఎద్దుకన్ను కాలిన ఇనుపగుళ్ళలాగ ఎర్రగా మెరుస్తూ కనిపిస్తుంది.

రోహిణి నక్షత్రం గురించి ఐతరేయ బ్రాహ్మణంలో చిత్రమైన కథ చెప్ప బడింది. సృష్టికర్త ప్రజాపతి 27మంది కూతుళ్ళలో రోహిణి అసాధారణ సౌందర్య వతి. ప్రజాపతి తన కూతురునే మోహించి. ఆమెను లేడిగామార్చి బలాత్కరించబోయాడు. రోహిణి ఆక్రోశిస్తూ పరుగెత్తసాగింది. దేవతలు ఈ సంగతి తెలుసుకుని, ఈ దుష్కార్యం జరుగ కుండా చేయమని మృగవ్యాధుని( మృగవ్యాధ రుద్రుని) ప్రార్థించాడు. ఈ మృగవ్యాధుడు మృగరూపంలో ఉన్న ప్రజాపతి(ఓరియన్‌ను) బాణప్రయోగం చేసి చంపాడు. మృగవ్యాధ నక్షత్రాన్ని “సిరియస్” అంటారు. ఆకాశంలో కనిపించే నక్షత్రాలన్నిటిలోను తేజోవంతమైనది ఇదే.

బీటా తౌరి అనబడే అజ్‌నథ్ మరో ప్రకాశవంతమైన తార. ఇది 131 కాంతిసంవత్సరాల దూరంలో సూర్యుని కంటే 294రెట్లు పెద్దది. గమ్మాతౌరి అనబడే హైడుమి, 154కాంతి.సం.రాల దూరంలో సూర్యుని కంటే 64రెట్లు పెద్ద నక్షత్రం ఉంది. మిగిలినవి సాధరణ నక్షత్రాలు.

Apr 21-May 21

**T** RUSTWORTHY
**A** MBITIOUS
**U**NDERSTANDING
**R**ELIABLE
**U**NRUFFLED
**S**TUBBORN



# జ్యోతిషంలో వృషభం




**రాశీ** చక్రంలో రెండవరాశివృషభం మేష రాశి పూర్తయిన తరువాత $30^0$ వరకు అవధి కలిగి అంటే $30^0$–$60^0$వరకు వ్యాపించి ఉన్న రాశి. ఈ రాశిలో కృత్తిక3 పాదాలు, రోహిణి, మృగశిర 2పాదాలు ఈ రాశిలో ఉంటాయి. ఇక సౌరమానం ప్రకారం అంటే సూర్యుడు ఈ రాశిలో సంచరించే కాలం మే15–జూన్ 14 మధ్యలో పుట్టిన వారు మేషరాశి జాతకులుగా చెప్పబడ్డారు.

పాశ్చాత్య దేశాలలో సాయన పద్ధతి అమలులో ఉండడం వారు 21ఏప్రియల్ నుండి మే 20 మధ్యలో పుట్టినవారు ఈ రాశికి చెందినవారుగా పరిగణిస్తారు. భారతీయ జ్యోతిషంలో నామ నక్షత్రములకు ఉన్న ప్రాధన్యత ఇంతా అంతా కాదు. ఈ కోవలో ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో అక్షరాలు పేరులోని మొదటి అక్షరాలుగా ఉన్నవారు వృశభరాశికి చెందినవారవుతారు.

సాధరణంగా ద్వాదశరాశులన్ని సమానమైన ప్రమాణంలో అంటే 30 డిగ్రీల ప్రమాణము కలిగి ఉన్నాయని చెప్పుకున్నా నిజానికి ఈ రాశులేవి సమాన అవధిలో లేవు. దీనిని భారతీయ జ్యోతిషం కొన్ని వేల సంవత్సరాల క్రితమే గుర్తించింది. నిత్య వ్యవహారంలో ఈ గణితమంతా గందరగోళానికి కారణం అవుతుందని భావించి సమానమైన భాగములుగా విభజించారు.

ప్రస్తుతం మనం చేసే గణితం తప్పా?

ఈ ప్రశ్నకు సమాధానం తప్పేనని చెప్పాలి. ఎందుకంటే రవి సంచార మార్గంలో 12రాశులలోని 27 లేదా 28నక్షత్రాలను మూడు రకాలుగా విభజించ బడ్డాయి.

అవి సమభోగ ($13^0$-10'-35''),అర్ధభోగ ($6^0$-35'-17''), అద్యర్ధభోగ ($19^0$-45'-52")నక్షత్రములు. ఇందులో కృత్తిక సమభోగ, రోహిణి అద్యర్ధభోగం, మృగశిర సమభోగనక్షత్రాలుగా చెప్పబడ్డాయి. ఇపుడు వృషభ రాశి ప్రమాణం

| | |
|---|---|
| కృత్తిక | 10-03-06-15+ |
| రోహిణి | 19-45-52-00+ |
| మృగశిర2 | 06-35-17-30 |
| = | 36-24-15-45 ఇది వృషభరాశి ప్రమాణం. |

సూక్ష్మ నక్షత్రగణితంచే మేషరాశీ అంత్యం $22^0$-03-10-45 నుండి $59^0$-27-26-30 వరకు వ్యాపించి ఉంటుంది.

ఇంతవరకు మనం చేసే గణితాలన్ని తప్పేనా అనుకోవద్దు. ఇది సూక్ష్మ నక్షత్ర గణన. ఇలా సూక్ష్మ నక్షత్రం ఆధారంగా జాతకములు, ముహూర్తములు పెట్టాలని అలాగే ధరవరలను చూసేప్పుడు ఈ పద్ధతిలో చూసినపుడు పూర్తి ఫలితాలు అనుభవంలోకి వస్తాయని సిద్ధాంత శిరోమణి గ్రంథాల్లో చెప్పబడింది.

రాబోయే అధ్యాయాల్లో వృషభరాశిలో పుట్టినవారి లక్షణాలు తెలియచేసి, వృషభ లగ్నం విశిష్ఠత, వృషభ లగ్నంలో జన్మించినవారికి సంబంధించిన అన్ని విశేషాలు వివరంగా చూడవచ్చును.

**వృషభరాశి లక్షణాలు**

**శ్వేతః శుక్రాధిపో దీర్ఘ శ్చతుష్పా చ్ఛర్వరీబలీ**
**యామ్యేట్ గ్రామ్యో వణిగ్భూమి రజః పృష్ఠోదయో వృషః॥**

**వృషభం తెల్లని రంగు కలది, శుక్రుడు అధిపతి, పొడవైనది,నాలుగు పాదములు, రాత్రియందు బలము, దక్షిణదిక్కు నివాసం, గ్రామమందు సంచారం, వైశ్యజాతి, భూతత్త్వము, రజోగుణ ప్రధానం, పృష్ఠోదయము కలిగినది అవుచున్నది.**

బృ.ప.హో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vrishabha+Lagnam**

* * *